క్లుప్తంగా

నేటి నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



బీరప్ప దేవాలయం

రామన్నపేట : రామన్నపేట మండలకేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన బీరప్ప దేవాలయంలో శుక్రవారం నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు పెద్ద కురమ మోటె లక్ష్మన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2న గంగ సేకరణ, అఖండ దీపారాధన, శ్రీ గణపతి, గౌరిపూజ, రక్షబంధనం, పంచగవ్యస్థాపన, ధ్వజారోహణం, యాగశాల ప్రవేశం, మండపారాధన, క్షేత్రపాలక పూజ, ప్రతిష్ఠాపన విగ్రహాల ఊరేగింపు, జలాభిషేకం పూజలు, 3న స్థాపిత మూలమంత్ర దేవతాహ్వాన పూజలు 4న యంత్ర, విగ్రహప్రతిష్ఠాపన, అలంకరణ, ప్రాణప్రతిష్ఠ, నేత్రోల్మీనము, బలిహరణ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎంపీ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలు



విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న వడ్లోజు వెంకటేష్

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి జన్మదిన వేడుకలను గురువారం వైఎస్సార్‌సీపీ అభిమాని వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గడ్డమీది నవీన్, రాజు, మంజుల, సుధాకర్, ఉదయశ్రీ, అజయ్ తదితరులు ఉన్నారు.

వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనర్సింహా రెడ్డి

మోత్కూరు : వేసవిలో నిర్వహించే క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహా రెడ్డి, జూడో మ్యాచ్ దాత పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. స్టాండర్డ్ సిటూరియో ఇంటర్నేషనల్ కరాటే దూ జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కరాటే, జూడో వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, మాజీ సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, కరాటే మాస్టర్ అన్నెపు వెంకట్, బొల్లు యాదగిరి, ఆయా సంఘాల ప్రతినిధులు ప్రదీప్ శర్మ, మనోహర్, పురుగుల శ్రీను, చొల్లేటి నరేష్, విష్ణుచారి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మోటకొండూర్: మండలంలోని కాటేపల్లి ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్‌లో జరిగిన పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురి కుటుంబాలను గురువారం మాజీ ఎంపీ బూర నర్సయ్య పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, మండల అధ్యక్షులు యెల్లంల శ్రీధర్‌రెడ్డి, పడమటి జగన్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కురుమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గొరిగె మల్లేష్ హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న భాదితులను కలిసి పరామర్శించారు. ఆయన వెంట కురుమ సంఘం నాయకులు గొరిగె ఐలయ్య, జెన్నె రఘు, పెద్దమల్లేష్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): మోటకొండూరు మండలం కాటెపల్లి ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో బాంబు పేలుడు సంఘటనలో మృతి చెందిన కల్వల నరేష్ కుటుంబాన్ని మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గురువారం పరామర్శించారు. రూ. 5వేల ఆర్థికసాయం అందచేశారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు..

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ మురళి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడ్డారు. భువనగిరి ఏఎస్పీ కె. రాహుల్ రెడ్డి గురువారం మురళిని పరామర్శించారు. ఆయన వెంట ఎస్ హెచ్ఓ సురేష్ కుమార్, ఎస్ఐలు, కుమారస్వామి, లక్ష్మీ నారాయణ ఉన్నారు.

వాడవాడలా మేడే వేడుకలు

జిల్లా వ్యాప్తంగా మేడే వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించారు. కార్మిక అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ హక్కుల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. – సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్ :జెండా ఆవిష్కరిస్తున్న ఎండీ జహంగీర్, సీపీఎం నాయకులు



యాదగిరిగుట్ట : మేడే వేడుకల్లో పాల్గొన్న సీపీఐ నాయకులు



భువనగిరిటౌన్ : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



మోత్కూరు : సీఐటీయూ ఆధ్వర్యంలో..



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, సీఐటీయూ నాయకులు



సంస్థాన్ నారాయణపురం : సీపీఐ ఆధ్వర్యంలో..



ఆలేరులో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..



ఆత్మకూరు(ఎం)లో..



రామన్నపేట : జెండా ఆవిష్కరణ పాల్గొన్న విద్యుత్ కార్మికులు



అడ్డగూడూరులో..



చౌటుప్పల్ : సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటో ర్యాలీ



మోటకొండూర్‌లో..



బీబీనగర్ : జెండావిష్కరణలో పాల్గొన్న సీపీఎం నాయకులు



భువనగిరిటౌన్ : మేడే వేడుకలో పాల్గొన్న నాయకులు



వలిగొండ : సీఐటీయూ ఆధ్వర్యంలో..



గుండాల : మాసాన్‌పల్లిలో..



రాజాపేటలో..



మోత్కూరు : బీఆర్ఎస్‌కేవీ ఆధ్వర్యంలో..



రామన్నపేట : ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..



యాదగిరిగుట్ట : హమాలీ సంఘం ఆధ్వర్యంలో..

వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు

బొమ్మలరామారం : వక్ఫ్ సవరణ చట్టంతో పేద ముస్లింలకు మేలు జరుగుతుందని కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన ఆ పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు వినోద్ నాయక్, ఎలబోయిన రవి శంకర్, రవీందర్ రెడ్డి, గుండ్ల గోపాల్, సాయి కుమార్, నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

పాలడుగులో బడిబాట

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కమలాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ, ప్రశాంతి, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన

అడ్డగూడూరు : మండలంలో బుధవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను గురువారం ఆర్ఐ రాజేష్ పరిశీలించారు. మండల కేంద్రానికి చెందిన రామనర్సయ్య , మెతుకు బచ్చమ్మలకు చెందిన ఇళ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. నివేదిక ఉన్నతాధికారులు ఇవ్వనున్నటట్లు తెలిపారు. ఆయన వెంట రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

మండంల కేంద్రంతో పాటు వెల్దేవి, అజీంపేట ,మానాయికుంట, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం తహసీల్దార్ శేషగిరిరావు పరిశీలించారు. వేల్దేవి గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేశారు. ఆయన వెంట ఏఓ పాండరంగచారి ఉన్నారు.

వయోవృద్ధుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న జయమోహనాచార్యులు

మోటకొండూర్: వయోవృద్ధుల సంక్షేమానికి టాస్కా(తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్) కృషి చేస్తుందని టాస్కా మండల అధ్యక్షుడు ముడుంబై జయమోహనాచార్యులు అన్నారు. గురువారం మండలంలోని వంగపల్లి, తాళ్లగూడెం గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాగి సహదేవ్, నూకల సుధాకర్‌రెడ్డి, గుంటి యాదగిరి, గుండ్లపల్లి మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాపాడేందుకు కృషిచేయాలి

భువనగిరిటౌన్ : కార్మికుల హక్కులను కాపాడేందుకు న్యాయవాదులు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ జిల్లా కార్యదరర్శి మాధవిలత అన్నారు. గురవారం పట్టణ కేంద్రంలోని కోర్టు ప్రాంగణంలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. అనంతరం కార్మిక చట్టాలపై రూపొందించిన బ్రోచర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్. జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శంకర్, ఎస్. రాజశేఖర్, సాయి శ్రీనివాస్, ప్రకాష్ రెడ్డి శ్రీశైలం పాల్గొన్నారు.

కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి

రామన్నపేట : కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలని రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు. గురువారం కార్మికుల హక్కులపై మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి శిరీషా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండీ మజీద్, న్యాయవాదులు ఉయ్యాల హన్మంత్, యాదాసు యాదయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, బి.అశోక్‌కుమార్, బి.డేవిడ్, దినేష్‌కుమార్, స్వామి, దంతూరి సత్తయ్య, ఎస్.రమేష్, నరసింహ పాల్గొన్నారు.



రామన్నపేట: అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సబిత

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

రాజాపేట : మండలంలోని బేగంపేట ఉన్నత పాఠశాలకు చెందిన 2004–05 బ్యాచ్ పూర్వ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించా రు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో గురువులు అనుముల ప్రభాకరచారి, గట్టు రఘు, పోతరాజు జగన్, రమావత్ నాగేశ్వర్‌రావు, బూక్యా సైదా, గాలి భాగ్య, ఎండీ నిజామ్, ఇండ్ల రామచంద్రం, నీల సిద్దిరాజు, బోగ హరినాథ్ పలువురు పూ ర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

మోత్కూరు : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని జై బాపు, జైభీమ్, జై సంవిదాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ అన్నారు. గురువారం మండలంలోని పాడిచేడు గ్రామంలో భారత రాజ్యాంగ పరి రక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మందుల సురేష్, పేలపూడి సత్యనారాయణ, పేలపూడి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ జిట్ట లక్ష్మయ్య, మాజీ సర్పంచ్‌లు పేలపూడి మధు, లెంకలపల్లి భిక్షమయ్య, ఎల్లయ్య, బండ లింగయ్య, తొంట బాబు, కృష్ణ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామానికి చెందిన జినుకల ప్రశాంతికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ.56వేల చెక్కును గురువారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర నర్సింహ, పోలేపాక చెమ్మయ్య, దామెర అంజయ్య, జినుకల మల్లేష్, కసిర బోయిన వెంకటేష్, నరాముల మహేష్, రేఖ మత్స్యగిరి పాల్గొన్నారు.

పుస్తకాలు బహూకరణ

వలిగొండ : మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయానికి గురువారం రెవెన్యూ అధికారి మనోహర్ రూ.10వేల విలువ గల పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్‌చార్జ్ పిట్టల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

ఘనంగా కల్యాణ మహోత్సవం

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితులు పానుగంటి బాలగంగాధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా జరిపించి రథోత్సవాన్ని నిర్వహించారు. వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కా ర్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ గుండెగాని అయిలయ్య, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కులగణనపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం

భువనగిరి: కులగణనపై మోదీ నిర్ణయం చరిత్రాత్మకమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బూర నర్సయ్యగౌడ్ అన్నారు. గురువారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చాలని తీసుకున్న నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతించాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందా మహేందర్‌గుప్తా, మాయ దశరథ, డీఎల్ఎన్ గౌడ్, పట్నం శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్, మహ్మమూద్, రత్నపురం బలరాం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైజయంతి, నర్సింహ్మచారి, శ్రీశైలం, సంతోష్, నర్సింగ్‌రావు, భరత్, సుధాకర్, శివ, శంకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'కుల గణన' నిర్ణయంపై హర్షం

చౌటుప్పల్ : జనగణనతోపాటు కులగణన చేపట్టాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, బీజేపీ పట్టణ, మండల అధ్యక్షులు కడారి కల్పన, కై రంకొండ అశోక్, నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ఉబ్బు భిక్షపతి, బాతరాజు సత్యం, ఊడగు వెంకటేశం, కాసుల వెంకటేశం, కడవేరు పాండు, కట్ట కృష్ణ, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు కుమార్, ఇటికాల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..



ఆలేరులో..

మోత్కూరు : జన గణనతో పాటు కుల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి పాల్గొన్నారు.

ఆలేరు : దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన చేపట్టనున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణ ఓబీసీ మోర్చా ఆధర్యంలో గురువారం పట్టణ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కామిటికారి కృష్ణ, నంద గంగేష్, వడ్డెమాన్ నరేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం

బీబీనగర్: పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళను 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రసవించిన సంఘటన గురువారం జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని రాఘవాపురం గ్రామ పరిధిలో గల పౌల్ట్రీ ఫాంలో పని చేస్తున్న సంగీత దేవికి పురటి నొప్పులు రావడంతో 108కు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న 108వాహన సిబ్బంది సంగీతను బీబీనగర్ పీహెచ్‌సీకి తరలిస్తుండగా పురటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ విద్యాసాగర్ కుటుంబ సభ్యుల సహకారంతో అంబులెన్స్ లోనే ప్రసవం చేశారు. సంగీత ఆడిపిల్లకు జన్మనివ్వగా తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని ఈఎంటీ విద్యాసాగర్, పైలెట్ రాఘవేంద్ర తెలిపారు.

మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

వలిగొండ : మండలంలోని దుప్పెల్లి సమీపంలోని మూసీ పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై యుగంధర్ గురువారం స్థానిక విలేకరులకు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బీబీనగర్: మండలంలోని జైనపల్లి గ్రామంలో గల శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్‌గుప్తా, మాజీ సర్పంచ్‌లు అంజయ్యగౌడ్, నరేందర్‌రెడ్డి, బాలమల్లేశ్, భూపాల్‌రెడ్డి, మహిపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

వలిగొండ : ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య అన్నారు. గురవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 4న కరీంనగర్‌లో నిర్వహించనున్న ఉద్యమకారుల సమావేశంలో ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవం తం చేయాలన్నారు. ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో శీలం స్వామి, గంధ మల్ల బాలయ్య, గంధ మల్ల మల్లమ్మ, మారగోని శ్రీనివాస్ గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్, కొండూరు సత్తయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులు పెట్టొద్దు

చౌటుప్పల్ : కొనుగోలు కేం ద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని తాళ్లసింగారం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ, మార్కెట్ డైరెక్టర్ సప్పి డి సంజీవరెడ్డి, రైతులు దొనకొండ నర్సింహ, కృష్ణ, బొంగు రాములు, పోలేపల్లి ముత్తయ్య, ఎల్లమ్మ, మల్లమ్మ, యాదయ్య, రవి పాల్గొన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య